సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 170 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | మంగళవారం 08-09-2026

## 'స్థానిక ఎన్నికలు.. కూటమి మోసాలు ప్రజలకు తెలియాలి'



- ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని తిరుపతి, చిత్తూరు జిల్లాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు.
- ప్రతి నియోజకవర్గం సమన్వయకర్త ఆయా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన చేయాలన్నారు.


ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని తిరుపతి, చిత్తూరు జిల్లాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

- రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- 'వాటర్ మ్యాన్'గా ఎకనామిక్ టైమ్స్ కథనంపై హర్షం
- సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం
- కార్యకర్తలే పార్టీకి బలం.. కూటమి ఐక్యత ముఖ్యం
- గత పాలనపై విమర్శలు.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి
- అభివృద్ధి, సంక్షేమంలో దూకుడు
- రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర 2047 విజన్
- కాంక్లేవ్ ప్రధాన ఉద్దేశం అదే..

### వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం..

# ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

**ఎన్టీఆర్ భవన్‌లో తొలిసారిగా లీడర్‌షిప్ కాంక్లేవ్..**




రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మిగతా 2లో

## జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్



- విజయసాయిరెడ్డి కొత్త పార్టీ యత్నాలపై సత్యకుమార్ విమర్శలు
- ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నారని ప్రశ్న
- జగన్ కేసుల్లో విజయసాయి ఏ–2గా ఉన్నారని వ్యాఖ్య

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యత్నాలపై ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, మిగతా 2లో

# ఛిద్రమైన కలలను నిలబెట్టగలరా?



- బిహార్‌లో విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, తుపాకులతో కాల్పులు జరపడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు.
- విరిగిన ఎముకలను సరిచేయవచ్చు గానీ చెదిరిపోయిన విద్యార్థుల కలలను పునరుద్ధరించగలరా? అని ప్రధాని మోదీ, బిహార్ సీఎం సామ్రాట్‌లను ప్రశ్నించారు.

వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడంతో మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు మిగతా 2లో

# 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్

- దేశవ్యాప్తంగా సమన్వయ వ్యూహం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- డ్రగ్స్ రహిత యువశక్తితోనే 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్య సాధన సాధ్యమని ప్రధాని విశ్వసిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.




పణజి: డ్రగ్స్ రహిత యువశక్తితోనే 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్య సాధన సాధ్యమని ప్రధాని విశ్వసిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. మిగతా 2లో

## వేల కోట్లు కొల్లగొడుతున్న పొంగులేటిని వెంటనే తొలగించాలి




- 22ఏ పేరుతో సాగుతున్న భూదందా వెనుక పొంగులేటి ఉన్నారన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- భూ కుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్
- రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు కావడం లేదని మండిపాటు

రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద మిగతా 2లో

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు
- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు
- సమస్యలపై అవగాహన, సంస్కారవంతంగా అంశాలను లేవనెత్తడంలో రైతు నాయకుడు సారంపల్లి మల్లారెడ్డికి సాటి లేరని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.
- కౌలు రైతుల సమస్య, పంటలకు గిట్టుబాటు ధర కోసం ఆయన ఎంతో పోరాడారన్నారు.

# రైతుల కోసం జీవితాన్ని ధారపోశారు

**తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర: సీఎం రేవంత్ రెడ్డి**



సమస్యలపై అవగాహన, సంస్కారవంతంగా అంశాలను లేవనెత్తడంలో రైతు నాయకుడు సారంపల్లి మల్లారెడ్డికి సాటి లేరని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.కౌలు రైతుల సమస్య, పంటలకు గిట్టుబాటు ధర కోసం ఆయన ఎంతో పోరాడారన్నారు. భూమి సారం నుంచి పంట తీసేవరకు సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్న ఎన్‌సైక్లోపీడియా సారంపల్లి.. ఆయన రాసిన పుస్తకాలు, లేవనెత్తిన అంశాలను దృష్టిలో పెట్టుకుని రైతాంగ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. రవీంద్రభారతిలో సోమవారం జరిగిన సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. తొలుత ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సారంపల్లి అంటే వ్యక్తిగతంగా తనకు ఎంతో అభిమానం అని, భూమి లేని నిరుపేదలకు కనీస కూలి ఉండాలని కమ్యూనిస్టులు కొట్లాడితే కనీస వేతన చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దున్నేవాడికి భూమి కోసం కమ్యూనిస్టులు పోరాడారంటూ మిగతా 2లో

### పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు ఎలా వసూలు చేయాలో

# డిప్యూటీ సీఎంకు తెలుసు



- పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు, పన్నులు ఎలా వసూలో చేయాలో సంబంధిత మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు బాగా తెలుసునని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.
- రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపడాలన్నదే బీజేపీ అజెండా అని చెప్పారు.
- కూటమి పార్టీలకు సీట్ల కేటాయింపులో ఫార్ములా అనేది లేదని, సమన్వయంతో సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.

పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు, పన్నులు ఎలా వసూలో చేయాలో సంబంధిత మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు బాగా తెలుసునని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మిగతా 2లో

## పార్టీ అప్పగించిన పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే

**ఆ పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే**

- మై-టీడీపీ యాప్‌లో పార్టీ కార్యక్రమాల వివరాలను అప్‌డేట్ చేస్తున్నాం
- పార్టీయే సుప్రీం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు.
- పార్టీ పదవుల్లో ఉన్న వారిని మంత్రులైనా.. ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనని ఆదేశించారు.




పార్టీయే సుప్రీం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ పదవుల్లో ఉన్న వారిని మంత్రులైనా.. ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనని ఆదేశించారు. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేలకు మిగతా 2లో

## మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం



- ఇది శాసన సభనా.. లేక కౌరవ సభనా? మహిళా ఎమ్మెల్యేల చీరెలు లాగిన వారిని వదిలిపెట్టం
- బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా అడ్డుకోవాలనే కుట్రతో రేవంత్ ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
- శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని వ్యాఖ్య
- శాసనసభ కౌరవసభలా మారిందని విమర్శ

తెలంగాణ శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై మిగతా 2లో

### అమరావతిపై నాకు అభ్యంతరం లేదు..

# మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు

**పార్టీ పెడతా.. కానీ సీఎం నేను అవ్వను**

- ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సిందేనన్న విజయసాయి
- రెడ్డి, కమ్మ సామాజికవర్గాల వారే సీఎంలుగా ఉండాలా అని ప్రశ్న
- తమ పార్టీలో 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తానని వెల్లడి



"అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే" అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## ఛిద్రమైన కలలను నిలబెట్టగలరా?

రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వారి గొంతును ప్రభుత్వం విని, వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే 'ఛాత్రోం కీ గూంజ్' (విద్యార్థుల గర్జన) మరింత హోరెత్తుతుందని 'ఎక్స్' వేదికగా శనివారం నాడు హెచ్చరించారు. కేంద్రంలోనైనా, రాష్ట్రంలోనైనా బీజేపీ పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీలు, నిలిచిపోయిన ఉద్యోగ నియామకాలు, భరించలేని విద్యా ఖర్చులు, హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, విషపూరితమైన ఆహారం, డీబీటీ పథకాల్లో మోసాలు విద్యార్థులను వేధిస్తున్నాయని విమర్శించారు. అంతేకాకుండా మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్సీ) వంటి రాజ్యాంగబద్ధ సంస్థను తమ గుప్పిట్లోకి తీసుకుని దాని విశ్వసనీయతను పాలకులు దెబ్బతీశారని ఆరోపించారు. మహారాష్ట్రలో ఉద్యోగ నియామకాల పరీక్షల వ్యవస్థను సమగ్రంగా సమీక్షించి, పారదర్శకత, భద్రత, జవాబుదారీతనం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, తుపాకులతో కాల్పులు జరపడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. విరిగిన ఎముకలను సరిచేయవచ్చు గానీ చెదిరిపోయిన విద్యార్థుల కలలను పునరుద్ధరించగలరా? అని ప్రధాని మోదీ, బిహార్ సీఎం సామ్రాట్‌లను ప్రశ్నించారు. బిహార్ విద్యార్థులు, యువతతో తాను ఇటీవల సమావేశమైన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం సోషల్ మీడియాలో షేర్ చేశారు. పరీక్షల విధానంలో అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థులు గళమెత్తినందుకు పోలీసులు లాఠీలతో చావబాదారని, కాల్పులు జరిపారని మండిపడ్డారు. పిల్లలు చేసిన పాపం ఏమిటి? కాల్పులు జరిపేటంత నేరం వారు ఏం చేశారు? అని నిలదీశారు. బిహార్‌లో ఏకే--47 బుల్లెట్ తాకడంతో ఒక విద్యార్థి కాలి ఎముక విరిగిపోయిందని, దాంతో సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న అతని కల కరిగిపోయిందని రాహుల్‌అన్నారు. మరో ఇద్దరు విద్యార్థుల భుజాల గుండా బుల్లెట్లు దూసుకెళ్లాయని తెలిపారు. విద్యార్థులు నేరస్తులు కాదని తేలి?చచెప్పారు. కుటుంబాల ఆశయాలను మోస్తూ చదువుకోవడానికి బయటకు వచి?చన పేద పిల్లలపై కాఠిన్యం ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నించారు. తూటా గాయాలు మానుతాయి గానీ పిల్లల మనసుల్లో లోతుగా పాతుకుపోయిన భయానికి చికిత్స చేసే ఆసుపత్రి ఎక్కడ ఉంది? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఛిద్రమైన కలలను మళ్లీ నిలబెట్టగలరా? అని నిలదీశారు.

## 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్

ప్రధాని సంకల్పం మేరకు 2029 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం రోడ్‌మ్యాప్ సిద్ధం చేసిందని తెలిపారు. నక్సలిజం, ఉగ్రవాద ముప్పును అంతం చేయడానికి మోదీ సర్కార్ ఎంతగానో కృషి చేసిందని, అదే తరహాలో 'అభివృద్ధి చెందిన భారత్' అనే స్వప్నాన్ని సాకారం చేసేందుకు కట్టుబడి ఉందని వివరించారు. ఇందులో భాగంగానే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను నిర్మూలించేందుకు దేశవ్యాప్తంగా సమన్వయంతో కూడిన వ్యూహాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలియజేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఆదివారం గోవాలోని పణజిలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014కు ముందు డ్రగ్స్‌పై పోరాటం చాలావరకు ఒంటరిగానే సాగిందన్నారు. దర్యాప్తు ఏజెన్సీలు తరచుగా చిన్నపాటి నిందితులను పట్టుకోవడంతోనే సంతృప్తి చెందేవని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తోందని స్పష్టంచేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై సమన్వయంతో కూడిన చర్యలను చేపట్టేందుకు 2019లో కార్యనిర్వాహక, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో 'మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధక జాతీయ సమన్వయ కమిటీ' అనే నాలుగు అంచెల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

### వేల కోట్లు కొల్లగొడుతున్న పొంగులేటిని వెంటనే తొలగించాలి

నివాళులర్పించిన అనంతరం, బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి... రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా అనేది అమలు కావడం లేదని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషిద్ధ భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన భూములను నిలిపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములకు రక్షణ కల్పించి రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరారు. 22ఏ భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయడంతో పాటు ఆయన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టారు. రాబోయే శాసనసభ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు, పోలీస్ నోటిఫికేషన్లు, ధరణి, భూభారతి అక్రమాలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

### పేపర్‌మిల్లు నుంచి పెనాల్టీలు ఎలా వసూలు చేయాలో డిప్యూటీ సీఎంకు తెలుసు

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపడాలన్నదే బీజేపీ అజెండా అని చెప్పారు. కూటమి పార్టీలకు సీట్ల కేటాయింపులో ఫార్ములా అనేది లేదని, సమన్వయంతో సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేయాలనేది బీజేపీ లక్ష్యమని, ఈనెల 17 నుంచి అక్టోబరు 17వ తేదీ వరకూ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం చేపడతామని ఆమె వెల్లడించారురాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్లు కాలుష్యంపై బీజేపీ ఎంపీ పురంధేశ్వరి సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ మిల్లు కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా పలువురు నేతలు సీరియస్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఆంధ్ర మిల్లు కాలుష్యంపై తెలుసుకున్న ఎంపీ పురంధేశ్వరి తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఉపాధి కోసం పరిశ్రమ అవసరమేనని, కానీ కుటుంబాల భవిష్యత్తు కూడా ముఖ్యమేనని చెప్పారు. పేపర్ మిల్లుపై కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని తెలిపారు. యాజమాన్యానికి సమాజం, పర్యావరణంపై బాధ్యత కూడా ఉండాలన్నారు. పరిశ్రమలు కచ్చితంగా ఉండాలని, అలా ఉంటేనే ఆర్థికంగా ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలుంటాయని, కానీ బాధ్యత ఉండాలన్నారు. ట్యాక్సులు కట్టడం నుంచి కాలుష్యం నివారణపైనా చర్యలు తీసుకోవాలన్నారు. పేపర్ మిల్లుపై చర్యల విషయంలో ఉద్యోగుల భవిష్యత్‌నూ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పురంధేశ్వరి తెలిపారు.

### 'స్థానిక ఎన్నికలు.. కూటమి మోసాలు ప్రజలకు తెలియాలి'

భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గం సమన్వయకర్త ఆయా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన చేయాలన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలపై ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గం ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులతో రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, భరత్, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి, మాజీ మంత్రి ఆర్కే రోజా, మాజీ ఎమ్మెల్యేలు వెంకటేగౌడ, బియ్యపు మధు సూధన్ రెడ్డి, డాక్టర్ సునీల్, మాజీ ఎంపీ రెడ్డప్ప, భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, కృపాలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వజ్ర భాస్కర్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ..'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక బ్రాండ్, ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు కూడా మీకు అందుతాయి. ఓట్లు వేసిన ప్రజలను చంద్రబాబు వెన్నుపోట్లతో పొడుస్తూనే ఉన్నాడు. నమ్మకం ద్రోహం చేస్తూ, అనుకూల మధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుంటున్నాడు. పచ్చ మీడియా, కూటమి మోసాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కార్యకర్తలందరూ క్రియాశీల కార్యకర్తలుగా పనిచేయాలి. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పాదయాత్ర కూడా మొదలు అవుతుంది. ఆలోపే మనమంతా సమిష్టిగా పనిచేద్దాం. పరస్పర చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందాం' అని చెప్పుకొచ్చారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ..'స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయనే సంకేతాలు వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్‌లో మొదటి స్థానంలో ఉంది. ఈ ఎన్నికలలో అందరం సమిష్టిగా పనిచేసి, పార్టీని గెలిపించుకుందాం' అని అన్నారు.మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ..'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. ఎన్నికల ముందు హామీలు వర్షం కురిపించారు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క పథకం అమలు చేయలేదు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం, 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేశారు. రాష్ట్రంలో ఫేక్ సర్టిఫికెట్స్‌తో ఉద్యోగాలు ఇచ్చారు. అనర్హులకు డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో రైతులు పరిస్థితి దయనీయంగా ఉంది. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పాలనలో కరువు వచ్చింది. ఈవీఎంలు మేనేజ్ చేసుకుని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది' అని వ్యాఖ్యానించారు

### జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్

అయితే దశాబ్దాల పాటు ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న వ్యక్తి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ అక్రమ ఆస్తుల కేసుల్లో విజయసాయిరెడ్డి ఏ-2గా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు."జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ నేరాలు చేయడంలో పార్టనర్స్" అని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో విచ్చలవిడిగా సాగిన నాసిరకం, అక్రమ మద్యం సరఫరా వల్ల రాష్ట్రంలో ఏకంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది తీవ్ర అనారోగ్య పాలయ్యారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయడంతో పాటు వేలాది కుటుంబాల నాశనానికి కారణమైన జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ ప్రజల కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అన్నారు.

# రైతుల కోసం జీవితాన్ని ధారపోశారు

అసైన్డ్ భూములను 24 లక్షల 56 వేల ఎకరాలు కాంగ్రెస్ ప్రభుత్వం పంచిందని, పది లక్షల ఎకరాలు ఆదివాసీల చేతుల్లో ఉన్నాయని తెలిపారు. ఇది కమ్యూస్టుల పోరాటానికి .. కాంగ్రెస్ పరిష్కారం చూపి ఉపాధి హామీ చట్టం ద్వారా పని కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తీసుకొచ్చిందని, కమ్యూనిస్టులు లేవనెత్తిన ప్రతీ సమస్యను కాంగ్రెస్ పరిష్కరించిందని ఆయన చెప్పారు. ఎన్నికల్లో కలిసినా కలవకపోయినా కమ్యూనిస్టుల పోరాటం కాంగ్రెస్ పార్టీకి ఉపయోగపడిందన్నారు. అందరం కలసి దేశంలో మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవ సరం ఉందన్నారు. పజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో గెలవలేనప్పుడు కొత్తకొత్త విధానాలను అవలంబిస్తున్నారని, 'సర' పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను టార్గెట్ చేసుకున్నారని, తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని, బెంగాల్‌లో చేసినట్లే తెలంగాణలో చేస్తామని బీజేపీ నాయకులు బరితెగించి మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా ప్రైవేటు ఏజెన్సీలను పెట్టి సర్వేలు చేయించి క్రమపద్ధతిలో బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగిస్తున్నారని, ఎన్నికల కమిషన్‌ను కూడా బీజేపీ రాజకీయాలకు వాడుకుంటోందని ఆరోపించారు. 'సర'పై ప్రధాన ప్రతిపక్షం ఒక్క మాట మాట్లాడటంలేదని, దీని వెనక వారికున్న అవగాహనను కమ్యూనిస్టులు అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికలు వేరు.. పేదల ప్రాథమిక హక్కులు వేరు అన్నారు. ఎర్ర జెండా కనిపిస్తే పేదవాడికి ఒక భరోసా అని పేర్కొన్నారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి నరేంద్రమోదీ మోదీ ఓటమే కమ్యూనిస్టుల గెలుపు అని అన్నారు. పేదల ఓటు హక్కును కమ్యూనిస్టులు కాపాడాలి అని పిలుపునిచ్చారు. కేబినెట్ సహచరులతో చర్చించి సారంపల్లి మల్లారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేస్తాం అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు.బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు.తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు.మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు.రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది.

## వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం సంతోషంగా ఉందని అన్నారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల 'లీడర్‌షిప్ కాన్‌క్లేవ్'లో ఆయన పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా సాగునీటి రంగంపై చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందన తీర్మానం ప్రవేశపెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీతో యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు, ఇప్పుడు జల సంరక్షణతో 'వాటర్ మ్యాన్'గా మారారని కొనియాడారు. పట్టిసీమ, హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం బాటలు వేస్తున్నారని ఎకనామిక్ టైమ్స్ కథనాన్ని ఆయన ఉటంకించారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యాన్ని కూడా ఆ పత్రిక ప్రశంసించిందని తెలిపారు. ఈ ప్రశంసల నేపథ్యంలో పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి చంద్రబాబుకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి అభినందనలు తెలిపారు.పొలిటికల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూ పాలనలో ముందుకు సాగుతున్నామని చంద్రబాబు తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు పూర్తి గౌరవం ఇస్తామని, అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవికి పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని అన్నారు. క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేసే వారికే పార్టీలో, చట్టసభల్లో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. "పార్టీ బలోపేతం ఎంత ముఖ్యమో, కూటమి ఐక్యత కూడా అంతే ముఖ్యం. ఫ్లెక్సీలు, ఫోటోల కోసం వివాదాలకు తావివ్వకుండా కలిసికట్టుగా పనిచేయాలి. 2024 కంటే 2029లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి," అని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెంటిలేటర్‌పై పెట్టి, వ్యవస్థలను విధ్వంసం చేసిందని చంద్రబాబు విమర్శించారు. పాలకుడు ఎలా ఉండకూడదో చెప్పడానికి గత పాలనే ఒక కేస్ స్టడీ అని వ్యాఖ్యానించారు. "వైసీపీ ఒక గొడ్డలి పార్టీ. ఉగ్రవాదుల తరహాలో హిట్-రన్-హైడ్ అనే విధానంతో రాజకీయాలు చేస్తోంది. వారి ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దు. ప్రతి ఆరోపణను వాస్తవాలతో (ఫ్యాక్ట్) గట్టిగా తిప్పికొట్టాలి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి," అని నేతలకు దిశానిర్దేశం చేశారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ విషయంలో వైసీపీ వక్రీకరణలకు పాల్పడుతోందని, వాటిని ఎండగట్టాలని సూచించారు.కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చంద్రబాబు వివరించారు. నెలకు రూ.73 వేల కోట్లతో 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు వంటి పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టామని, మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, రాయలసీమలో పరిశ్రమలు, అమరావతిలో క్వాంటం టెక్నాలజీ హబ్ ఏర్పాటుతో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని వివరించారు. రాజముద్ర, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భూములకు భద్రత కల్పిస్తూ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన లీడర్‌షిప్ ట్రైనింగ్ కాంక్లేవ్‌కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నాయకులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాజకీయ నాయకులు సమాజంలో వేగంగా జరుగుతున్న మార్పులను గమనిస్తూ, వర్తమాన పరిస్థితులను అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రజాప్రతినిధులు నిరంతరం అందుబాటులో ఉన్నప్పుడే నమ్మకాన్ని పొందగలరని నాయకులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూపొందించిన 'స్వర్ణాంధ్ర 2047 విజన్' డాక్యుమెంట్‌ను చంద్రబాబు సభలో ప్రస్తావించారు. రాష్ట్రానికి ఉన్న చాలా ఆర్థిక, సాంకేతిక అవకాశాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తే మెజారిటీ ఇబ్బందులు తొలగిపోతాయని, ఆ వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే పూర్తిస్థాయి నివేదికను ప్రజల ముందుకు తీసుకొస్తామన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తిస్థాయి సహకారం, మద్దతు లభిస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.వ్యక్తిగతంగా తనకు లభించిన గుర్తింపులను ప్రస్తావిస్తూ, ఎకనమిక్ టైమ్స్ తనకు ప్రతిష్ఠాత్మక అవార్డును అందించిందని తెలిపారు. నిరంతరం ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చే నాయకుడిగా, తాను ప్రతినెల కనీసం నాలుగు రోజుల పాటు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నానని చెప్పారు. నాయకులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి పర్యటనలు పెంచాలని, అప్పుడే క్షేత్రస్థాయి సమస్యలపై స్పష్టత వస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేయడమే ఈ కాంక్లేవ్ ప్రధాన ఉద్దేశమని చంద్రబాబు వెల్లడించారు.అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ సమావేశం జరిగింది.ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యాచరణను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా 'ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీనితో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిల్లో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసి, చట్టం అమలు తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

## పార్టీ అప్పగించిన పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే

ఈరోజు సోమవారం, మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వర్క్‌షాప్‌లో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు.పార్టీ ఏదైనా పని చెబితే.. దానికే ప్రయారిటీ ఇవ్వాలని మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు. క్వాంటం టవర్స్‌కు సంబంధించిన ఓ కార్యక్రమం ఉందని తనను ఆహ్వానిస్తే... పార్టీ తనకో పని అప్పచెప్పిందని... తాను రానని స్పష్టం చేశానని పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పనులను తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే... దానికే హై ప్రయారిటీ ఇవ్వాలని ఆదేశించారు. పార్టీ పదవుల్లో ఉన్న వారు.. పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడానికి ఎవరి అనుమతి అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న చంద్రబాబు బీ-ఫారం ఇవ్వకుంటే మంత్రులు కాలేరని, ఎమ్మెల్యేలు కారని తేల్చిచెప్పారు.పార్టీని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఉండదనే విషయాన్ని.. ప్రతి క్షణం గుర్తుంచుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయనేది.. నిరంతరం సమీక్షించుకుంటూ టీడీపీ కేడర్ వెళ్లాలని సూచించారు. మై-టీడీపీ యాప్‌లో పార్టీ కార్యక్రమాల వివరాలను పూర్తిగా అప్‌డేట్ చేస్తున్నామని వెల్లడించారు. ఆ సమాచారం ఆధారంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని మంత్రి నారా లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.ఎన్టీఆర్ ట్రస్టు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో) అడుసుపల్లి గోపిని మంత్రి లోకేశ్ ఆదివారం పరామర్శించారు. తిరుపతి జిల్లా పాకాల మండలం అడుసుపల్లెకు చెందిన గోపి తండ్రి ఆంజనేయులు నాయుడు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో గోపి నివాసానికి సాయంత్రం వచ్చిన లోకేశ్ ఆయనతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆంజనేయులు చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. అక్కడి నుంచి చిత్తూరు వెళ్లిన లోకేశ్ ఇటీవల మృతిచెందిన టీడీపీ నాయకుడు వసంతకుమార్ ఇంటికి వెళ్లారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. లోకేశ్ వెంట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారు రాజేశ్, ఎమ్మెల్యేలు అమరనాథరెడ్డి, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, గురజాల జగన్మోహన్, కె.మురళీమోహన్, వీఎం థామస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఉన్నారు.'వాస్తవ పరిస్థితులను, గణాంకాలను వక్రీకరిస్తున్నారు. అధికారిక గణాంకాలు ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత రేటు 71.4 శాతంగా స్పష్టం చేస్తుంటే.. విద్యా శాఖ మంత్రి మాత్రం 82.1 శాతం అంటూ ప్రచారం చేయడం వెనుక ఉన్న లెక్కల మతలబు ఏమిటి?' అని ప్రశ్నించారు. ఇంకా పూర్తికాని 2026 సంవత్సరానికి అక్షరాస్యత గణాంకాలు ఎలా వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతూ పోస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను ట్యాగ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆ పోస్టులో ఇంకా ఏమన్నారంటే..'సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఏ స్థాయిలో తప్పుడు సమాచారంతో ప్రచారం చేసుకుంటోందో చూస్తుంటే నిజంగా ఆశ్చర్యం కలుగుతోంది. 2024లో 72.6 శాతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత రేటు 2026లో 82.1 శాతానికి పెరిగిందని విద్యా శాఖ మంత్రి ప్రకటించారు. కానీ 2026 కేలండర్ సంవత్సరానికి సంబంధించిన అక్షరాస్యత గణాంకాలను ఇప్పటి వరకు ఏ అధికారిక సంస్థా విడుదల చేయలేదు.

## అమరావతిపై నాకు అభ్యంతరం లేదు.. మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు

రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఆయన... భవిష్యత్ కార్యాచరణపై మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని.. ఏపీని రూ. 12 లక్షల కోట్ల అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకే తమ కొత్త పార్టీ ఉద్భవిస్తోందని స్పష్టం చేశారు. కేవలం రెడ్డి, కమ్మ సామాజిక వర్గాల వారే సీఎం స్థానంలో ఉండాలా? ఆయన ప్రశ్నించారు. బీసీలతో సహా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని... తమ పార్టీలో ఏకంగా 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తామని హామీ ఇచ్చారు.ఇదే సమయంలో ఆయన మరొక సంచలన ప్రకటన చేశారు. తన పార్టీకి తాను సీఎం అభ్యర్థిని కాదని స్పష్టం చేశారు. బాల్ థాకరే తరహాలో కేవలం 'మెంటర్' గా మాత్రమే దిశానిర్దేశం చేస్తానని తేల్చిచెప్పారు. తన కుటుంబ సభ్యులు ఎవరూ కూడా పదవుల్లో ఉండరని స్పష్టం చేశారు. రాష్ట్రం విడిపోయినప్పుడు రూ. 1.02 లక్షల కోట్లుగా ఉన్న అప్పులు, గత 12 ఏళ్ల పాలనలో రూ. 12 లక్షల కోట్లకు ఎలా చేరాయని... ఆ సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందని ప్రశ్నించారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి అద్దెలను అదుపులోకి తీసుకురావడమే తమ పార్టీ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి కొత్త పార్టీ రాబోతుందని, ఏపీ ప్రజలను అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు తమ పార్టీ పనిచేస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ఏపీ రాజకీయాలు, భవిష్యత్ కార్యాచరణపై ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు సంచలన విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో రెడ్లు, కమ్మ సామాజిక వర్గాలు మాత్రమే కాకుండా అనేక వర్గాలు ఉన్నాయని, బీసీల్లోనూ సమర్థులైన వారున్నారని పేర్కొంటూ ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. పార్టీలో ఏకంగా 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తామని, నేటి యువత (జెన్-జీ) ప్రశ్నిస్తోంది కాబట్టే ప్రభుత్వాలు భయపడుతున్నాయని అభిప్రాయపడ్డారు.

నేను సీఎం అభ్యర్థిని కాను

తన రాజకీయ పార్టీకి సీఎం అభ్యర్థిని తాను కాదని, తనతో పాటు కుటుంబ సభ్యులు ఎవరూ పదవుల్లో ఉండరని తేల్చిచెప్పారు. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే తరహాలో తాను పార్టీకి కేవలం మెంటర్ గా మాత్రమే వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. తాను రెండేళ్లుగా రాజకీయాలకు దూరంగా లేనని, పుస్తక రచనపైనే పూర్తిగా ఫోకస్ పెట్టానని, ఒక కులం చరిత్రను ఆ పుస్తకంలో పొందుపరిచానని తెలిపారు. తమ పార్టీలో ఉండేవారికి మొట్టమొదట దేశభక్తి ఉండాలని షరతు పెట్టారు. రాష్ట్రం విడిపోయినప్పుడు రూ. 1.02 లక్షల కోట్లుగా ఉన్న అప్పు, గత 12 ఏళ్లలో రూ. 12 లక్షల కోట్లకు చేరిందని మండిపడ్డారు. ఈ అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్ళాయని ప్రశ్నించారు.ఇక.. తాను అమరావతిని వ్యతిరేకించడం లేదని, మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించి తీరాల్సిందేనని తేల్చిచెప్పారు. అమరావతికి పరిశ్రమలను తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, కరెంట్ ఛార్జీల నియంత్రణే తమ పార్టీ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు.తగిన చర్యలు తీసుకోవాలని పీసీబీ అధికారులకు సూచించారు. ఈ కంపెనీ యథేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతోందని, పన్నులు మాత్రం ఉద్దేశపూర్వ కంగా ఎగ్గొడుతోం దని అన్నారు. పన్ను చెల్లించాలని నోటీసు ఇచ్చిన ప్రతి సారీ కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకు తిరుగుతోందని ఆక్షేపించారు. తప్పును సరిదిద్దుకునే అవ కాశం ఇచ్చినా స్పందించలేదని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం

పోలీసులు అత్యంత దురుసుగా వ్యవహరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులు ఎవరూ సభలోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే రేవంత్ ప్రభుత్వం ఈ రకమైన అణచివేత చర్యలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. ప్రతిపక్షం లేని సభను నడిపించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తిన ఆయన... అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నిరసన టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు లేని తప్పు, మేం అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తే తప్పవుతుందా? నల్ల టీషర్టులపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం నేరమా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు లేదా?" అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఇది అసలైన శాసనసభలా కాకుండా కౌరవసభలా మారిందని తీవ్రస్థాయిలో అభివర్ణించారు.మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కిన పోలీస్ అధికారులను, అలాగే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి హింసించిన ఖాకీలను సప్తసముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఆందోళనలో కేటీఆర్ చేయి, ముఖంపై గాయాలయ్యాయని, కనీసం ఆసుపత్రికి కూడా తరలించకుండా అడ్డుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల పై జరిగిన ఈ దాడులు, అక్రమ అరెస్టులన్నింటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హరీశ్‌రావు స్పష్టం చేశారు.ఇది శాసన సభనా.. లేక కౌరవ సభనా? మహిళా ఎమ్మెల్యేల చీరెలు లాగుతారా?ప్రజాప్రతి నిధులపై పోలీసు లను ప్రయోగిస్తారా? ఎమ్మెల్యేలను మెడ పట్టి గెంటేస్తారా..ఇదేం రాజ్యం రేవంత్ రెడ్డి, పోలీ సు రాజ్యం నడుపుతున్నావా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాన్ని నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య తోపులాట జరి గింది. మహిళా ఎమ్మెల్యేలు అని చూడా కూండా జుట్టు పట్టి, చీరలాగి అమానవీయంగా ప్రర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే అన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, పింఛన్లు, ఫీజు రియింబర్స్ మెంట్, రైతులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల గురించి అసెంబ్లీలో మమ్మల్ని మాట్లాడకుండా గొంతు నొక్కారు. వెయ్యి రోజుల విఫల పాలన వాస్తవాలు బట్ట బయలు అవుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడిందన్నారు. అందుకే మా పై పోలీసులను ప్రయోగించారు.

# ఈనెల 7 నుండి 16 వరకు కొత్త పెన్షన్లకు దరఖాస్తుల స్వీకరణ

అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాచారం చేరేలా

విస్తృత ప్రచారం నిర్వహించాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్) :** కొత్తగా పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిన నేపథ్యంలో అర్హత కలిగిన వారందరూ సెప్టెంబర్ 7 వ తేదీ నుండి 16 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణపై అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త పెన్షన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. అన్ని స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో పింఛన్ కు దరఖాస్తు చేసుకోవడానికి నిర్ణీత నమూనాలో దరఖాస్తు ఫారాలను ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హత కలిగిన వారు దరఖాస్తును పూరించి, అవసరమైన ధృవపత్రాలతో సంబంధిత స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం సిస్టమ్ జనరేటెడ్ అక్నాలెడ్జ్‌మెంట్ అందజేస్తారన్నారు. అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు, ధ్రువీకరణ తదితర ప్రక్రియలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో ఈ ప్రక్రియ సక్రమంగా అమలవుతున్నదీ, లేదో అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అర్హత కలిగిన వారు స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు కార్యాలయంలో వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్త పెన్షన్లకు దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన వారు దరఖాస్తులు సమర్పించేలా గ్రామ, వార్డు స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### అవసరమైన ధృవపత్రాలు

అన్ని కేటగిరీలకు సాధారణంగా ఆధార్ కార్డు, రైస్ కార్డు లేదా ఆదాయ ధృవపత్రంతో పాటు సంబంధిత కేటగిరీకి అవసరమైన ప్రత్యేక ధృవపత్రాలను సమర్పించాలి.

**వృద్ధాప్య పింఛన్ :** వయస్సు నిర్ధారణకు ఆధార్.

**వితంతు పింఛన్:** భర్త మరణ ధృవపత్రం, భర్త ఆధార్ నంబర్.

**ఒంటరి మహిళ:** వివాహిత అయితే కోర్టు/అదాలత్ విడాకుల డిక్రీ; అవివాహిత అయితే తహసీల్దార్ జారీ చేసే వివాహం కాని ధృవపత్రం.

**దివ్యాంగుల పింఛన్:** 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ బెంచ్‌మార్క్ దివ్యాంగత్వాన్ని నిర్ధారించే సాూణాూ=జువీ ధృవపత్రం.

**చేనేత కార్మికులు:** చేనేత మరియు జౌళి శాఖ ధృవపత్రం.

**మత్స్యకారులు:** మత్స్య శాఖ ధృవపత్రం.

**డప్పు కళాకారులు:** సాంఘిక సంక్షేమ శాఖ ధృవపత్రం.

**సంప్రదాయ చెప్పుల తయారీదారులు:** సాంఘిక సంక్షేమ శాఖ ధృవపత్రం.

**కల్లుగీత కార్మికులు:** నిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ధృవపత్రం.

**ట్రాన్స్‌జెండర్ లబ్ధిదారులు:** జిల్లా వైద్య మండలి ధృవపత్రం.

# బానిస రాజకీయాలకు బైబై చెప్పండి... బాధ్యతగల పౌరులుగా నిలవండి!

చేయి చేయి కలపండి... గుండ్రేవుల ప్రాజెక్టు సాధించండి!

నూతన రాజకీయ మార్పుతో తెలుగు రాష్ట్రాలకు బంగారు భవిష్యత్

ఓటుకు నోటు రాజకీయాలకు స్వస్తి పలకాలి

ప్రజల కోసం పోరాడే నాయకత్వాన్ని ప్రోత్సహిద్దాం

-- జీరో బడ్జెట్ పాలిటిక్స్ నాయకుడు షేక్ నౌషాద్ పిలుపు

**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్ ):** బానిస రాజకీయ పార్టీలను వీడి, బాధ్యతగల పౌరులమని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని జీరో బడ్జెట్ పాలిటిక్స్ నాయకుడు షేక్ నౌషాద్ పిలుపునిచ్చారు. బానిస నాయకులను కాకుండా ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకునే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు, ప్రగతిని కాపాడుకోవడానికి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని కోరారు. నూతన రాజకీయ మార్పు ద్వారానే మెరుగైన, సంపన్న సమాజాన్ని నిర్మించగలమని నౌషాద్ పేర్కొన్నారు. ఓటుకు నోటు, విదేశీ పర్యటనలు, ఉచిత హామీలు వంటి ప్రలోభాలతో ప్రజలను ఆకర్షించే పాలకులతో నిజమైన అభివృద్ధి సాధ్యం కాదన్నారు. సామాజిక స్పృహ, బాధ్యత, నిజాయితీ కలిగిన నాయకత్వంతోనే భద్రతతో కూడిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.

### కార్పొరేట్ రాజకీయాలపై విమర్శలు..

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో కొనసాగుతున్న కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టీల పాలన సమాజానికి మేలు చేసేదిగా కనిపించడం లేదని నౌషాద్ విమర్శించారు. ఒకప్పుడు ప్రభుత్వం అంటే ప్రజల్లో నమ్మకం, భరోసా ఉండేదని, నేడు ప్రభుత్వం అంటే మాయ, దగా అనే భావన పెరుగుతోందని అన్నారు. అభివృద్ధికి తగిన ఫలితాలు లేకుండానే లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై భారాలు మోపడం నేటి ప్రభుత్వ విధానాలకు నిదర్శనమని ఆరోపించారు. అపారమైన సహజ, ఖనిజ సంపద కలిగిన భారతదేశంలో అత్యధిక ప్రజలు పేదరికం, నిరుపేదరికంతో జీవించడం పాలనా వైఫల్యానికి ఉదాహరణ అని పేర్కొన్నారు. సామాన్యులకు అందని చట్టరక్షణ, సగటు పౌరుడికి అందుబాటులో లేని న్యాయం నేటి పాలనా వ్యవస్థలో ప్రధాన సమస్యలుగా మారాయని ఆయన అన్నారు. ప్రతి ఎన్నికల్లో ఉచిత పథకాలు, ఆకర్షణీయమైన హామీలతో ఓట్లు సాధించి, అనంతరం ప్రజా సంపదను దోచుకోవడమే కొన్ని రాజకీయ పార్టీల విధానంగా మారిందని విమర్శించారు.

### యువత మేల్కొనాలి...

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న యువతీ యువకులు కూడా బానిస రాజకీయ పార్టీల చర్చల్లో విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని నౌషాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు విదేశీ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాటం చేసి దేశానికి స్వేచ్ఛను సాధించారని గుర్తుచేశారు. వారి త్యాగస్ఫూర్తికి నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. మరోసారి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో దేశ నిర్మాణంలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి బాధ్యతగల పౌరులు ఉన్నారని నిరూపించుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు.

### గుండ్రేవుల ప్రాజెక్టు కోసం ఐక్య పోరాటం చేయాలి..

కర్నూలు ప్రాంతంలో హంద్రీ, తుంగభద్ర నదులు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రజలు సాగు, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని నౌషాద్ అన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే గుండ్రేవుల ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టు ముందుకు సాగకపోవడం విచారకరమన్నారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా ప్రకటించిన ప్రభుత్వం పరిశ్రమలకు, రైతులకు భవిష్యత్తులో నీటిని ఏ విధంగా అందిస్తుందో ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. "చేయి చేయి కలుపుదాం... గుండ్రేవుల ప్రాజెక్టును సాధిద్దాం" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా రాయలసీమ భవిష్యత్తు కోసం అందరూ గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు ఉద్యమించాలని కోరారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలబడే నాయకత్వం ఎక్కడ...?

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని కొందరు నాయకులు, పాలకులు పార్టీలు మరియు అధిష్టానాలకు బానిసలుగా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని నౌషాద్ ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పార్లమెంట్‌కు వెళ్లే ప్రజాప్రతినిధుల్లో సొంత నియోజకవర్గాల అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాల కోసం చట్టసభల్లో ధైర్యంగా మాట్లాడే నిజాయితీ గల నాయకత్వం కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడం కంటే కార్పొరేట్ శక్తులు, కేంద్రాధిపత్య రాజకీయాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోందని అన్నారు. తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు, ప్రతిష్ఠను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

### కార్పొరేట్ మీడియా ధోరణులపై ఆందోళన..

కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థల ధోరణుల కారణంగా తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే ప్రమాదం ఉందని నౌషాద్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్యుల కష్టాలు, సామాజిక సమస్యలు, పాలనా లోపాలు, విద్యా-వైద్య రంగాల్లో జరుగుతున్న దోపిడీలు, ఆర్థిక వ్యవస్థలోని అవకతవకలు వంటి అంశాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. కొన్ని మీడియా సంస్థలు ప్రజా వ్యతిరేక శక్తులను కూడా ప్రజానాయకులుగా చిత్రీకరించే స్థాయికి చేరడం సమాజానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. మీడియా



తన సామాజిక బాధ్యతను గుర్తించి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా వేదికలు అనేక సందర్భాల్లో ప్రభుత్వాలు, అధికార వ్యవస్థల నిర్ణయాలను ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విలువలు, సామాజిక బాధ్యత కలిగిన మీడియా సంస్థలను ప్రజలు, యువత ప్రోత్సహించాలని కోరారు.

### రాయలసీమ ప్రజలను స్వావలంబన దిశగా నడిపించాలి...

రాయలసీమ ప్రాంతంలోని పాలకులు తమ సొంత ప్రచారాలకే పరిమితమవుతూ ప్రజలను ప్రభుత్వ పథకాలపై ఆధారపడే పరిస్థితికి నెట్టివేస్తున్నారని నౌషాద్ విమర్శించారు. మౌనం, బలహీనత, భయం సమాజాన్ని మరియు కుటుంబ వ్యవస్థను ప్రమాదకరంగా వెంటాడుతాయని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాలకు అద్భుతమైన భవిష్యత్తు కావాలంటే, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలంటే నూతన రాజకీయ మార్పు తప్పనిసరి అన్నారు. డబ్బు, బహుమతులు, ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని తెలిపారు. బాధ్యతాయుతమైన ఓటుతోనే తెలుగు రాష్ట్రాల ప్రజలు సంపన్న సమాజ నిర్మాణానికి పునాది వేయగలరని పేర్కొన్నారు. "బానిస రాజకీయాలను తిరస్కరిద్దాం... బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం... నూతన రాజకీయ మార్పుతో తెలుగు రాష్ట్రాల భవిష్యత్తును కాపాడుకుందాం" అని షేక్ నౌషాద్ పిలుపునిచ్చారు.

-- షేక్ నౌషాద్

జీరో బడ్జెట్ పాలిటిక్స్

# ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు పోలీసుల ప్రభంజనం!

32 పతకాలతో రాష్ట్రస్థాయిలో కర్నూలు పోలీసుల సత్తా!

విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్):** ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్ మరియు డ్యూటీ మీట్‌లో కర్నూలు జిల్లా పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 32 పతకాలు సాధించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. విజేతలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. గుంటూరు నాగార్జున నగరంలోని విట్ యూనివర్సిటీలో సెప్టెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్ మరియు డ్యూటీ మీట్‌లో కర్నూలు జిల్లాకు చెందిన 63 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ క్రీడాంశాల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. కర్నూలు జిల్లా పోలీసు క్రీడాకారులు మొత్తం 7 బంగారు, 11 వెండి, 14 కాంస్య పతకాలు సాధించి మొత్తం 32 పతకాలను కైవసం చేసుకున్నారు.

### రాష్ట్రస్థాయిలో విశిష్ట స్థానాలు

పురుషుల విభాగంలో హ్యాండ్‌బాల్‌లో కర్నూలు జిల్లా జట్టు



రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించింది. హాకీలో పురుషుల విభాగం రెండవ స్థానం కైవసం చేసుకుంది. మహిళల విభాగంలో హ్యాండ్‌బాల్‌లో మూడవ స్థానం, కబడ్డీలో మూడవ స్థానం, బాస్కెట్‌బాల్‌లో రెండవ స్థానం సాధించారు. అదేవిధంగా విడియోగ్రఫీ, రెజ్లింగ్, మహిళల 10 కిలోమీటర్ల రేస్ వాక్ విభాగాల్లో కర్నూలు జిల్లా పోలీసు క్రీడాకారులు రాష్ట్రంలోనే ప్రథమ స్థానాలు సాధించడం విశేషం. సైంటిఫిక్ ఎయిడ్స్ ఇన్వెస్టిగేషన్, విడియోగ్రఫీ, జూడో, ఆర్చరీ, అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, రెజ్లింగ్, ఆర్మ్ రెజ్లింగ్, బాక్సింగ్, మార్షల్ ఆర్ట్స్, తైక్వాండో, స్విమ్మింగ్ తదితర క్రీడాంశాల్లో కర్నూలు జిల్లా పోలీసు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు.

### విజేతలకు ఎస్పీ అభినందనలు

సోమవారం కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించి, వారి విజయాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తి, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన పోలీసు క్రీడాకారులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, కర్నూలు ఒకటవ పట్టణ సీఐ మారుతిశంకర్, పత్తికొండ సీఐ జయన్న, ఆర్ఐ జావేద్, ఎస్సై సమీర్ భాష, ఇతర ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.



# తండ్రి తలపై కర్రతో దాడి చేసిన కుమారుడు... చికిత్స పొందుతూ మృతి

మృతుడి సోదరుడు ఈదురు భాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు





**వెల్దుర్తి, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్) :** కుటుంబ తగదాలు, గొడవల కారణంతో కుమారుడు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన తండ్రి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈ సంఘటన వెల్దుర్తి టౌన్‌లోని ఐజి నగర్‌లో చోటుచేసుకుంది. స్థానిక వివరాల ప్రకారం... ఐజి నగర్‌కు చెందిన షేక్షావలికి మరొక మహిళతో ఉన్న అక్రమ సంబంధం విషయమై భార్య మస్తాన్ బి తో తరచూ వివాదాలు జరుగుతుండేవి. సుమారు నాలుగు రోజుల క్రితం వీరిద్దరి మధ్య గొడవ జరగగా, పెద్ద కుమారుడు మస్తాన్ వలి తండ్రిని మందలించాడు. అయితే శనివారం రాత్రి 10:30 గంటల సమయంలో షేక్షావలి మళ్లీ భార్యతో గొడవపడి, ఆమె గొంతు నులమడంతో అపస్మారక స్థితి చేరుకుంది. ఇది గమనించిన పెద్ద కుమారుడు మస్తాన్ వలి ఆగ్రహానికి గురై, పక్కనే ఉన్న కర్రతో తండ్రి తల వెనుక భాగాన కొట్టాడు. ఈ దాడిలో షేక్షావలి తలకు తీవ్ర గాయమై రక్తం కారింది. అనంతరం, కుమారుడే తండ్రిని ఆటోలో ఆసుపత్రికి తీసుకెళ్లి, మెట్లపై నుంచి జారిపడినట్లు చెప్పి అడ్మిట్ చేయించాడు. అయితే, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ షేక్షావలి మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని సోదరుడు ఈదురు భాష పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు ముద్దాయి మస్తాన్ వలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## రిజర్వేషన్లు ప్రక్రియను నిబంధనాల ప్రకారం పరిశీలించాలి



**డోన్ టౌన్, సెప్టెంబర్ 07,(సీమ కిరణం న్యూస్):** నిబంధన ప్రకారం రిజర్వేషన్ పక్రియను కులాల వారీగా పరిశీలించాలని మున్సిపాలిటీ కమిషనర్ కాశిరెడ్డి నరేష్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి.శబరిన్ సచివాలయ సిబ్బందికి తెలిపారు.డోన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కులాల వారీ రిజర్వేషన్‌కు సంబంధించిన విధివిధానాలు, రిజర్వేషన్‌కు సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, సక్రమంగా నమోదు చేయడంతో పాటు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించాలని సిబ్బందికి వారు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అధికారులు సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.

## ఎస్టి,ఎస్సి,బిసి తుది ఓటర్ల జాబితా

పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు



**ప్యాపిలి, సెప్టెంబర్ 7 (సీమ కిరణం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు ప్యాపిలి మండలం ప్యాపిలి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్టి ,ఎస్సి, బిసి తుది ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, సెప్టెంబర్ 7న ప్యాపిలి గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రజల పరిశీలనార్థం ప్రచురించినట్లు ధృవీకరించారు. సంబంధిత వర్గాల ఓటర్లు జాబితాను పరిశీలించుకోవాలని సూచించారు.


## ప్రకృతి సాగుతోనే రైతుకు లాభం



తహసీల్దార్ భారతి

**ప్యాపిలి సెప్టెంబర్ 07 (సీమ కిరణం న్యూస్):** రసాయన రహిత ప్రకృతి సాగు విధానాలు రైతులకు ఆర్థిక భరోసానివ్వడంతో పాటు యావత్ సమాజానికి మేలైన ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని స్థానిక తహసీల్దార్ భారతి పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని (స్టాల్) ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ప్రకృతి సిద్ధంగా పండించిన పలు రకాల ఆహార ఉత్పత్తులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భారతి మాట్లాడుతూ.నేటి కాలంలో రసాయన అవశేషాలు లేని స్వచ్ఛమైన ఆహారోత్పత్తుల ఆవశ్యకత ఎంతగానో పెరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల రైతులకు పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గి, నికర లాభాలు సమకూరుతాయని తెలిపారు. అదే సమయంలో నేల సారాన్ని పునరుద్ధరిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ఈ సాగు విధానం కీలకంగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజలందరూ విషరహిత, సహజసిద్ధమైన ఆహారాన్ని నిత్య జీవితంలో అలవర్చుకుని దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గోవిందరాజులు, రవి కుమార్, నీలకంఠేశ్వర్, ఐసీ ఆర్పీలు, స్థానిక రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల పరిశీలన



**డోన్ టౌన్, సెప్టెంబర్ 07,(సీమ కిరణం న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా డోన్ పట్టణంలోని పోలింగ్ బూత్‌లను మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వారి సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ ఏర్పాట్లు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు కొత్త దరఖాస్తుల స్వీకరణ

సెప్టెంబరు 7 నుంచి 16 వరకు దరఖాస్తుల నమోదు

అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబరు 07, (సీమకిరణం న్యూస్) :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అర్హులైన కొత్త లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంపై జిల్లా, మండల స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద సెప్టెంబరు 7 నుంచి 16వ తేదీ వరకు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో కొత్త పింఛన్ దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత కార్యాలయాల్లో సమర్పించాలని, డిజిటల్ అసిస్టెంట్/వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ (ఔజుణూూ) వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వ-ఖ్జ పూర్తి చేసిన అనంతరం దరఖాస్తుదారులకు రశీదు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల ప్రాథమిక అర్హతలను సెప్టెంబరు 17 నుంచి 21 వరకు పరిశీలించనున్నారని, అర్హత పొందిన దరఖాస్తులకు సెప్టెంబరు 22 నుంచి 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం తుది పరిశీలన, బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించే ప్రక్రియను సెప్టెంబరు 25, 26 తేదీల్లో చేపడతారని వివరించారు. కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రైస్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు పింఛన్ కేటగిరీకి సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగులు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు తెలిపే సదరమ్ సర్టిఫికెట్, ఇతర ప్రత్యేక కేటగిరీల వారు సంబంధిత అధికారుల ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదలైన అనంతరం అర్హులైన వారికి పింఛన్ మంజూరు ఉత్తర్వులు ఆన్‌లైన్‌లో జారీ అవుతాయని, పింఛన్ మంజూరైన నెల నుంచే చెల్లింపులు వర్తిస్తాయని, గత నెలలకు సంబంధించి బకాయి చెల్లింపులు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు కాలపట్టికను కచ్చితంగా పాటిస్తూ దరఖాస్తుల పరిశీలనను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## పోలీసు సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలే బలం

-నెల్లూరు జిల్లా ఎస్పీ డా అజిత వేజెండ్ల,

-డీటీసీలో 35 కంప్యూటర్లతో నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం






**నెల్లూరు,సెప్టెంబర్ 7, (సీమ కిరణం న్యూస్)::** పోలీసు సిబ్బందిలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల తెలిపారు.ఇందులో భాగంగా నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ (డీటీసీ)లో 35 కంప్యూటర్లతో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి,అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలను పరిశీలించారు. శిక్షణ పొందుతున్న 176 మంది ఎస్సీటీ పీసీలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు,పోలీసు విధుల్లో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.పోలీసు శాఖలో డిజిటల్ సాంకేతికత వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి పోలీసు సిబ్బందికి ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు.నూతన కంప్యూటర్ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులకు ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, డిజిటల్ పోలీసింగ్,ఆన్‌లైన్ పోలీసు సేవలు,డేటా నిర్వహణ,సైబర్ నేరాలపై అవగాహన తదితర అంశాల్లో శిక్షణ పొందేందుకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు విధుల్లో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, మెరుగైన సేవలను అందించవచ్చని ఆమె పేర్కొన్నారు.శిక్షణ సమయంలో సిబ్బంది కంప్యూటర్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుని తమ సాంకేతిక నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సీహెచ్. సౌజన్య, డీఎస్పీ డీటీసీ గిరిధర్, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఆత్మకూరు డీఎస్పీ వెంకటేశ్వర్లు, కావలి డీఎస్పీ వి. రమణ కుమార్, ఇన్‌స్పెక్టర్ డీటీసీ నాగేశ్వరమ్మ, ఇతర పోలీసు అధికారులు, డీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మరింత చేరువగా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు

-బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ జనరల్ మేనేజర్ ఎంవీఎస్ సుధాకర్


-పొదలకూరు రోడ్డులో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖ ప్రారంభం.. రూ.కోటి విలువైన రుణాల పంపిణీ





**నెల్లూరు, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్):** ఖాతాదారులందరికీ మెరుగైన,నాణ్యమైన బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుకు సాగుతోందని ఆ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎంవీఎస్ సుధాకర్ తెలిపారు. నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో వెంగళరావునగర్ మెయిన్ రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా పొదలకూరు రోడ్డు శాఖను సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ ఎంవీఎస్ సుధాకర్,రీజినల్ మేనేజర్ నాగకుమార్ హాజరయ్యారు. బ్రాంచ్ మేనేజర్ హేమంత్‌తో పాటు వివిధ శాఖల మేనేజర్లు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు బ్యాంకు సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.నూతన శాఖ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హోమ్‌లోన్లు, కార్‌లోన్లు తదితర రుణాలు పొందిన పలువురు ఖాతాదారులకు సుమారు రూ.కోటి విలువైన రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ హేమంత్ మాట్లాడుతూ పొదలకూరు రోడ్డులో నూతన శాఖ ప్రారంభించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నాణ్యమైన సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల బ్యాంకింగ్ సేవలను వేగంగా,పారదర్శకంగా అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.పొదుపు ఖాతాలు,వివిధ రకాల రుణాలు,డిజిటల్ లావాదేవీలు,నగదు లావాదేవీలు తదితర సేవలను నూతన శాఖలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు.ప్రజలు, ఖాతాదారులు బ్యాంక్ ఆఫ్ బరోడా అందిస్తున్న వివిధ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని హేమంత్ కోరారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన పలు శాఖల మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది,ఖాతాదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారుల దాడి



-10 మద్యం సీసాలు స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

**నెల్లూరు,సెప్టెంబర్ 7,( సీమ కిరణం న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నెల్లూరు-1 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. సెప్టెంబర్ 7న నెల్లూరు నగరంలోని పొర్లుకట్ట ప్రాంతంలో అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తున్న పరంజి నగరాజును ఎక్సైజ్ సిబ్బంది అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 180 మి.లీ. పరిమాణం కలిగిన 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. ఈ దాడిలో పి,ఈఎస్ఐ జేకేవీఎన్ మురళీకృష్ణతో పాటు కానిస్టేబుళ్లు ఎస్‌కే. గౌస్ బాషా,ఎస్‌కే రఫీ పాల్గొన్నారు.అక్రమ మద్యం విక్రయాలపై సమర్థవంతంగా చర్యలు చేపట్టిన సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.అక్రమ మద్యం విక్రయాలు,అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# కర్నూలు రేంజ్ పోలీసుల క్రీడా సత్తా.. 86 పతకాల పంట!

ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు రేంజ్ హవా

బంగారం.. వెండి.. కాంస్యం.. 86 పతకాలతో

కర్నూలు రేంజ్ సంచలనం

మహిళలు ఛాంపియన్లు.. పురుషులు రన్నరప్..

కర్నూలు రేంజ్ ఘన విజయం

విజేతలను అభినందించిన కర్నూలు రేంజ్ డీఐజీ

డాక్టర్ కోయ ప్రవీణ్



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్):** ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు రేంజ్ పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 86 పతకాలు సాధించి ఘన విజయం నమోదు చేశారు. మహిళల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి కర్నూలు రేంజ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. ఇటీవల గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు రేంజ్‌కు చెందిన పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సోమవారం తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన 54 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ క్రీడాంశాల్లో పాల్గొని మొత్తం 26 బంగారు, 32 వెండి, 28 కాంస్య పతకాలు సాధించి మొత్తం 86 పతకాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, త్రోబాల్, టెన్నిస్, మార్షల్ ఆర్ట్స్, రెజ్లింగ్, ఆర్మ్ రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో కర్నూలు రేంజ్ పోలీసు క్రీడాకారులు సత్తా చాటారు. మహిళల విభాగంలో మార్షల్ ఆర్ట్స్, రెజ్లింగ్, ఆర్మ్ రెజ్లింగ్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం సాధించారు. పురుషుల విభాగంలో మార్షల్ ఆర్ట్స్‌లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే సైంటిఫిక్ ఎయిడ్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినాలజీ డ్యూటీ మీట్ విభాగంలో కర్నూలు రేంజ్‌కు చెందిన ఒక ఇన్‌స్పెక్టర్ ప్రథమ బహుమతి సాధించడం విశేషమని డీఐజీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కర్నూలు రేంజ్‌కు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకువచ్చిన పోలీసు క్రీడాకారులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, నంద్యాల ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.

## 25 ఏళ్లుగా నిస్వార్థ సేవలందిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ అభినందనీయం

-ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్





**నెల్లూరు,వెంకటాచలం, సెప్టెంబర్ 7,(సీమకిరణం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం, నిస్వార్థ ప్రజాసేవలో గత 25 సంవత్సరాలుగా స్వర్ణభారత్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రశంసించారు.వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణం ప్రజామందిరంలో సోమవారం నిర్వహించిన "స్వర్ణభారత్--సేవా హారతి" 25 వసంతాల సేవోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు,రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ,వై. సత్యకుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్,ముప్పవరపు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముప్పవరపు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా అక్షర విద్యాలయ ప్రాంగణాన్ని, సోమా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని సందర్శించిన సీఎం యోగి ఆదిత్యనాథ్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, ట్రస్ట్ శిక్షణార్థులతో ముచ్చటించారు.అనంతరం స్వర్ణభారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి యోగి మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ ఏర్పాటుకు స్ఫూర్తిగా నిలిచిన భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు బహుముఖ ప్రజ్ఞాశాలి అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.సరళత, సహజత్వం, నిరాడంబరమైన వ్యక్తిత్వంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.భావజాలాలకు అతీతంగా అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిత్వం వెంకయ్యనాయుడిదని, రాజ్యసభ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో అన్ని పార్టీలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఆ పదవికి, బాధ్యతలకు అద్భుతంగా న్యాయం చేశారని ప్రశంసించారు.ఉత్తర,దక్షిణ భారతదేశాల మధ్య వెంకయ్యనాయుడు సాంస్కృతిక వారధిగా పనిచేశారని,తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు, వేషభాషలు,వంటకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 2001లో శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు స్వర్ణభారత్ ట్రస్ట్ స్థాపనకు శ్రీకారం చుట్టారని యోగి తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి, గ్రామీణ సాధికారత, స్వయం సమృద్ధి కోసం ట్రస్ట్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మానవులకు వైద్య సేవలతో పాటు పశువులకు వైద్యం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక రంగాల్లో ట్రస్ట్ సేవలు అందిస్తోందని తెలిపారు. స్వర్ణభారత్ ట్రస్ట్ సేవా ప్రయాణం ప్రారంభమైందని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అదే సమయంలో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే మరో మహత్తర ప్రయాణం కూడా ప్రారంభమైందని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల ప్రస్థానం, స్వర్ణభారత్ ట్రస్ట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానం ఒకేసారి పూర్తికావడం ఆనందదాయకమన్నారు.ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేసినప్పుడే సానుకూలమైన, శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.భారతదేశంలో గ్రామాలు ఒకప్పుడు జ్ఞానం, సంస్కృతి,సంప్రదాయాలు, జల సంరక్షణ, ఆర్థిక వ్యవస్థకు కేంద్రాలుగా ఉండేవని యోగి తెలిపారు. పశుపోషణ, గ్రామీణ చేతివృత్తులు, ఉత్పత్తి, వినియోగం వంటి అన్ని అంశాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమై ఉండేవని వివరించారు.మహాత్మా గాంధీ కలలుగన్న "గ్రామ స్వరాజ్యం", నానాజీ దేశ్‌ముఖ్ రూపొందించిన చిత్రకూట్ గ్రామీణాభివృద్ధి నమూనా స్ఫూర్తితో స్వర్ణభారత్ ట్రస్ట్ గ్రామీణ సాధికారతకు కృషి చేస్తోందని ప్రశంసించారు. 2001లో శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు

### చదువుకు దూరమైన పిల్లలకు అండగా..

చదువుకు దూరమైన పిల్లలను చేరదీసి వారికి ఉచిత విద్య, వసతి కల్పిస్తున్న బ్రిడ్జ్ స్కూల్ సేవలు అభినందనీయమని,పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్,పక్కా ఇళ్లు,ఉజ్వల వంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనేక ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు.స్వర్ణభారత్ ట్రస్ట్ కూడా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆటోక్యాడ్, జీఐఎస్, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాల్లో శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. గత 25 సంవత్సరాలుగా ట్రస్ట్ చేస్తున్న సేవలు కేవలం సేవా కార్యక్రమాలు మాత్రమే కాదని, గ్రామీణాభివృద్ధి, సామాజిక సాధికారత, యువత మరియు మహిళల అభ్యున్నతి, జాతి నిర్మాణానికి చేస్తున్న మహత్తర కృషి అని కొనియాడారు.స్వర్ణభారత్ ట్రస్ట్ సేవా ప్రయాణం భవిష్యత్తులో మరింత విస్తరించి, వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు,విద్యార్థులు, శిక్షణార్థులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య యోగి ఆదిత్యనాథ్ పర్యటన విజయవంతం

-449 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు

-ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిన పర్యటన





**నెల్లూరు/వెంకటాచలం సెప్టెంబర్ 7,(సీమ కిరణం న్యూస్:** వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యటన పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా పోలీసులు విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సీహెచ్. సౌజన్య నేతృత్వంలో మొత్తం 449 మంది పోలీసు అధికారులు,సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.హెలిప్యాడ్, వీవీఐపీ రూట్లు,కార్యక్రమ ప్రాంగణం,ప్రవేశ-- నిష్క్రమణ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలతో పాటు కీలక ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

### వీవీఐపీ రూట్లపై ప్రత్యేక నిఘా

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వీవీఐపీ రూట్ల భద్రత,రూట్ క్లియరెన్స్, యాక్సెస్ కంట్రోల్,ట్రాఫిక్ నియంత్రణ,వాహనాల రాకపోకలు,పార్కింగ్ నిర్వహణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు,ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టారు.

### బాంబ్,డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు

కార్యక్రమ ప్రాంగణం, హెలిప్యాడ్,వీవీఐపీ మార్గాలు,ఇతర కీలక ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రోడ్ ఓపెనింగ్ పార్టీ (=ఱా),యాంటీ సబోటేజ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచారు.

### డ్రోన్లు,సీసీటీవీలతో నిరంతర పర్యవేక్షణ

అత్యాధునిక డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు,పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా కార్యక్రమ ప్రాంగణం, హెలిప్యాడ్,వీవీఐపీ రూట్లు, ఇతర కీలక ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందించేలా వివిధ విభాగాల మధ్య సమన్వయం ఏర్పాటు చేశారు. పర్యటన విజయవంతంగా ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్ బందోబస్తులో పాల్గొన్న పోలీసు అధికారులు,సిబ్బందిని అభినందించారు. క్రమశిక్షణ,అప్రమత్తత, సమన్వయం, సమయపాలనతో విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు.అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్,రూట్ భద్రత తదితర ఏర్పాట్లలో పోలీసులకు సహకరించిన జిల్లా ప్రజలకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ బందోబస్తు విధుల్లో ×ఱా సౌత్ కోస్టల్, గుంటూరు శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సీహెచ్. సౌజన్యతో పాటు పోలీసు సబ్ డివిజనల్ అధికారులు, సర్కిల్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాలలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ డిమాండ్

అర్ధరాత్రి దొంగలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు అరెస్టును ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి

అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి

**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 07, (సీమకిరణం న్యూస్):** నంద్యాల జిల్లాలో ఐ న్యూస్ రిపోర్టర్స్ ని అర్ధరాత్రి సమయంలో ఇంటికి వెళ్లి దొంగలను అరెస్టు చేసినట్లుగా పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంఘాలు తీవ్రం ఖండించాయి. నంద్యాలలో జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండిస్తూ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం దగ్గర నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.గోరంట్లప్ప, జిల్లా సీనియర్ నాయకులు టీ.జీ.ప్రసాద్,నగర అధ్యక్షుడు శివశంకర్, ఏపీ బీజేపి జిల్లా నాయకులు మధు మాట్లాడుతూ నంద్యాలలో మంత్రి కొడుకుల మీద వార్తలు ప్రసారం చేసారని అనుచరులు ఫిర్యాదు చేయడంతో అర్ధరాత్రి సమయంలో ఉగ్రవాదులను, దొంగలను అరెస్ట్ చేసినట్లుగా కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురయ్యే విధంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యకిని మూల స్తంభమైన ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ప్రతినిధులను పూర్తిగా ఇబ్బందులు గురి చేసే విధంగా పోలీస్ చర్యలను వారు తప్పు పట్టారు పత్రికా స్వేచ్ఛను మీడియా స్వేచ్ఛను హరించే విధంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఏమైనా తప్పుడు కథనాలని ప్రసారం చేస్తే ప్రజాస్వామ్యపద్ధంగా డెఫినేషన్ వేయొచ్చు కానీ వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కుమారులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నట్టు వార్తలు ఇస్తే.. న్యాయపరంగా ఎదుర్కోవాల్సింది పోయి అక్రమ కేసులు పెట్టి జర్నలిస్టులను లొంగదీసుకోవాలని చూస్తే అది కుదరదని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.నంద్యాల టూ టౌన్ పోలీసులు దౌర్జన్యం చేయడం సిగ్గుచేటన్నారు. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బసవరాజు, రిపోర్టర్స్ పై మంత్రి కుమారులు, రౌడీ షీటర్లు బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. అంతటితో ఆగకుండా రిపోర్టర్స్ పై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. రిపోర్టర్ల పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరిని కలుపుకొని ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

## ఉత్తరప్రదేశ్ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు జిల్లా ఎస్పీ



**నెల్లూరు/వెంకటాచలం, సెప్టెంబర్ 7,(సీమ కిరణం న్యూస్):** వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్,ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి యోగి ఆదిత్యనాథ్ హాజరైన నేపథ్యంలో కార్యక్రమ ప్రాంగణంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టారు.అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com